మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 17.11.2024

హైదరాబాద్ HYDERABAD

పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం
Pages: 12+4+32 Pages SUNDAY supplement

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 162 ‖ వెల (Price) రూ.8.00

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com
/ntdailyonline


రెడ్ క్యాటగిరీ పట్టదేమి?



ఎక్కువ ఫార్మా కంపెనీలు ఈ క్యాటగిరీలోనే

ప్రత్యేక జోన్ లేక కష్టాలు

కాలుష్య కారక పరిశ్రమలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

›9

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



## 10 మంది శిశువుల సజీవదహనం

ఝాన్సీ దవాఖానలో ఘోర అగ్నిప్రమాదం

ఐసీయూలో వ్యాపించిన మంటలు ›8

ఊపిరాడక 10 మంది పసికందుల మృతి

మరో 16 మంది పిల్లలకు తీవ్రగాయాలు

ఆర్తనాదాలతో దద్దరిల్లిన మెడికల్ కాలేజీ

*యూపీలోని ఝాన్సీలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 10 మంది నవజాత శిశువులు సజీవదహనం అయ్యారు. మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కళాశాల దవాఖానలోని ఐసీయూలో శుక్రవారం రాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోగా, 16 మంది మృత్యువుతో పోరాడుతున్నారు.*



## మళ్లీ రగిలిన మణిపూర్

ఆరుగురు మైతీ మహిళలు, చిన్నారుల మృతదేహాలు లభ్యం ›8

రాష్ట్రంలో వెల్లువెత్తిన నిరసనలు

మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి

ఇంటర్నెట్ బంద్, కర్ఫ్యూ విధింపు



ఫ్యూచర్ సిటీ కోసం రేడియల్ రోడ్ల సర్వే చేపట్టిన అధికారులను రాచులూరులో అడ్డుకుని నిలదీస్తున్న రైతులు

# ఫోర్త్ సిటీపై పల్లెల ఫైట్

## రోడ్డు సర్వేలో అధికారులు.. అడ్డుకుని వెనక్కి పంపిన రైతులు

**రేడియల్ రోడ్ల కోసం గ్రామాల్లో సర్కారు సర్వే**

**రాచులూరు, బేగంపేటలో అడ్డుకున్న రైతులు**

**ఫ్యూచర్ సిటీ కోసం పొలాలు గుంజుకుంటరా?**

**మాకు చెప్పకుండా మా భూముల్లో సర్వే చేస్తరా?**

**భూములిచ్చేది లేదని తెగేసి చెప్పిన అన్నదాతలు**

**అధికారులపై ఆగ్రహం.. 'గో బ్యాక్' నినాదాలు**

**రెండు గంటలపాటు ఆ గ్రామాల్లో ఉద్రిక్త పరిస్థితి**

**తహసీల్దార్ నచ్చజెప్పినా వినిపించుకోని రైతులు**

**లగచర్ల నేపథ్యంలో అధికారుల వెనకడుగు**

కందుకూరు, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ): తమ భవిష్యత్తును కాలరాసి ఫ్యూచర్ సిటీ కోసం నిర్మించే రోడ్డు మార్గానికి భూములు ఇచ్చేది లేదని రాచులూరు, బేగంపేట గ్రామాల రైతులు తెగేసి చెప్పారు. శనివారం సర్వేకు వచ్చిన అధికారులను అడ్డుకుని 'గోబ్యాక్' అని నినాదాలు చేశారు. దీంతో ఆ గ్రామాల్లో రెండు గంటలపాటు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సర్వే చేయడానికి వీల్లేదని పేర్కొన్నారు. కోట్ల రూపాయల విలువ చేసే భూములను కారుచౌకగా లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. అవే తమకు జీవనాధారమని, అవి కోల్పోతే బతికేదెలా అని అధికారులను నిలదీశారు. 'మా భూముల్లో మాకు తెలియకుండా సర్వే చేస్తారా? ఇదెక్కడి అన్యాయం. మీ రోడ్డు కోసం మా భూమి తీసుకోవడం ఏంటి? మా భూమికి ధర నిర్ణయించాల్సింది మేం, ›5వ పేజీలో

### బిల్లులు చెల్లించకుంటే సీఎంను అడ్డుకుంటం

20 లోగా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలి

లేకుంటే వేములవాడ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌ను నిలదీస్తం ›10

మాజీ సర్పంచుల హెచ్చరిక

# రెండు నెలల్లో శ్రీశైలం ఖాళీ?

## భారీగా నీటిని తరలిస్తున్న ఏపీ ప్రభుత్వం

- పోతిరెడ్డిపాడు ద్వారా రోజుకు 36 వేల క్యూసెక్కులు డ్రా
- రోజుకు 4 వేల క్యూసెక్కులే ఎత్తిపోస్తున్న ఎంజీకేఎల్ఐ
- మనవైపు ప్రారంభంకాని పాలమూరు ప్రాజెక్టు పంపింగ్
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ముున్ముందు గడ్డుకాలమే
- ముందస్తు ప్రణాళికలు చేపట్టని కాంగ్రెస్ సర్కారు



రాయలసీమకు పోతిరెడ్డిపాడు నుంచి భారీగా తరలుతున్న కృష్ణా జలాలు

కొల్లాపూర్, నవంబర్ 16: కృష్ణా జలాలను ఏపీ అడ్డూ అదుపూ లేకుండా తరలించుకుపోతున్నది. కాల్వల ద్వారా నీటిని ఎక్కువ మొత్తంలో తరలిస్తున్నది. ఈ తరలింపును ఇప్పటికైనా అడ్డుకోకపోతే ముప్పు ముంచుకొచ్చే ప్రమాదం నెలకొన్నది. ఇప్పటికే నిండుకుండలా ఉన్న శ్రీశైలం డ్యాం రెండు నెలల్లో ఖాళీ అవుతుందన్న ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతున్నది. రేవంత్ సర్కారు ఇప్పటికైనా మేల్కొని శ్రీశైలం ప్రాజెక్టులో నీటినిల్వలు కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఇటు పంటలకు, అటు తాగునీటికి రాబోయే రోజుల్లో గడ్డుకాలం తప్పదని రైతులు వాపోతున్నారు. పోతిరెడ్డిపాడు కాల్వ ద్వారా ఏపీ కృష్ణా జలాలను భారీగా ›5వ పేజీలో

### కండ్లప్పగించి చూస్తున్న సర్కార్

450 టీఎంసీలకు పైగా తరలించుకుపోతున్న ఏపీ ప్రభుత్వం

అయినా ప్రేక్షకపాత్రలో రేవంత్ సర్కార్: నాగం జనార్దన్‌రెడ్డి ›5



# మద్యం మత్తులో తెలంగాణ!

రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యం.. ఖజానా నింపుకొంటున్న ప్రభుత్వం

సగటున 9 లీటర్లు తాగేస్తున్న ప్రజలు.. తలసరి వినియోగంలో మనమే టాప్

తాగుడులో పేదలదే సింహభాగం.. మద్యం ద్వారా 12శాతం ఆదాయం ›6

గ్రామీణంలోనే వినియోగం అధికం.. జాతీయ, అంతర్జాతీయ సర్వేలు వెల్లడి









## పరిపాలనలో రేవంత్ ఫెయిల్

ఆరు గ్యారెంటీలకు మంగళం

తెలంగాణలో ఒక్క హామీనీ నెరవేర్చలేదు

మహారాష్ట్ర ఎన్నికల సభలో పవన్ కల్యాణ్ ›10



›6

## గురుకులంలో విద్యార్థిని ఆత్మహత్య

తరగతి గదిలో ఉరి వేసుకున్న స్వాతి

సంగారెడ్డి జిల్లా కొత్లాపూర్‌లో ఘటన

ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు

## ఈ ప్రిన్సిపాల్ మాకొద్దు

అనవసరంగా వేధిస్తున్నారు

రోడ్డెక్కిన లక్ష్మీపూర్ గురుకులం విద్యార్థినులు

అధికారుల విచారణ.. ప్రిన్సిపాల్ సస్పెన్షన్ ›6